
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 30, డిసెంబర్, 2025






# అక్రమ ఇసుక రవాణాకి సూత్రదారులేవరు..?

**లక్ష్మిదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** జిల్లా నడిబోడ్డున రాత్రి, పగలు తేడా లేకుండా యాధేచ్చగా ఇసుక మాఫియా చెలరేగిపోతున్నది. చాతకొండ, సాటవారిగూడెం, అశోక్ నగర్, పెనుబల్లి ప్రాంతాలల్లో గల మూర్రేడు వాగు, గోధుమ వాగుల్లో నుండి ఇబ్బడి మూబ్బాడిగా అర్ధరాత్రులు అనేక ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఈ అక్రమ దందాకు కొందరు ప్రభుత్వ అధికారులు, అధికారపార్టీ నాయకుల అండదండలున్నాయనే విమర్శలు కూడా జోరుగా వస్తున్నా వాటిపైన రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. మరో వైపున రెవెన్యూ, మైనింగ్ అధికారుల తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ ఈ అక్రమ ఇసుక దందా ఎలా కొనసాగుతుంది వీటికి సూత్రదారులేవరు...?

3లో

## ఆలల.. ఊయలపై భద్రాద్రి రాముడు

- అపురూపం రాములోరి జలవిహారం..
- సీతారాముల జలవిహారం ముగ్ధ మనోహరం...!
- భాజా భజంత్రీల సందడి...
- వేద ఘోష పరిమళాలు...
- మిరిమిట్లు గొలిపే వెలుగు జిలుగులు...
- అశేష భక్తజన సందోహం..
- హైలెస్సో హైలెస్సా అంటూ ఆ చూడాముచ్చటైన జంట నదీ విహారం..
- జగదభి రామ జానకి రామా అంటూ భక్తుల జయ జయ ద్వానాలు...
- శ్రీరామచంద్రుడు సీతా లక్ష్మణ సమేతంగా గావించిన తెప్పోత్సవం
- ఆబాలగోపాలాన్ని మైమరిపించింది...
- దక్షిణ అయోధ్య భద్రాచలం మురిసి మెరిసింది.




2లో






## జూలూరుపాడు నర్సరీలోని టేకు, నారవేప దుంగలు మాయం



3లో

- అటవీ శాఖ బీట్ అధికారి ఇంట్లో,ఆవరణంలో ప్రత్యక్షం
- నర్సరీ నుంచి లైలాండ్ వ్యాన్ ద్వారా దుంగల తరలింపు
- ఆదివారం రాత్రి దుంగలను స్వాధీనం చేసున్న ఫారెస్ట్ సిబ్బంది
- టేకు, నారవేప దుంగలు ఎక్కడివి..?
- సమాచారం కొరకు వెళ్లిన విలేకరిని అడ్డుకున్న ఎఫ్ బిఓ కుటుంబ సభ్యులు
- కార్యాలయానికి తరలించిన కొంత కలప పక్కదారి..?
- సంఘటనపై పొంతనలేని సమాధానం ఇస్తున్న ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు

## బుక్, పెన్, పెన్సిల్‌లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలి



ఖమ్మం, డిసెంబర్-29 : బుక్స్, పెన్స్, పెన్సిల్స్ లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రజలు బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



2లో

## సమర్ధవంతమైన పోలీసింగ్‌తో నేరాలకు అడ్డుకట్ట

**ఖమ్మం, ప్రతినిధి డిసెంబర్ 29 :** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నేరాల తీరుతెన్నులను పోలీస్ కమిషనర్ (సీపీ) సునీల్ దత్ సోమవారం వెల్లడించారు. జిల్లాలో సమర్ధవంతమైన పోలీసింగ్ కొనసాగుతున్నప్పటికీ, కొన్ని విభాగాల్లో నేరాలు పెరగగా, మరికొన్ని విభాగాల్లో గణనీయంగా తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు.

- నేరాల నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్
- ఖమ్మం జిల్లా వార్షిక నేరాల సమీక్ష
- పెరిగిన ఎఫ్.ఐ.ఆర్ లు.. తగ్గిన హత్యలు
- మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వెల్లడి

# ఆలల.. ఊయలపై భద్రాద్రి రాముడు





**భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్) :** భద్రాచలం మహా పుణ్యక్షేత్రం.. పుణ్య తీర్థం కూడా... ముక్కోటి వేడుక తరతరాలుగా సాంప్రదాయ బద్ధంగా ఇక్కడ వైభవంగా జరుపుతారు. ఈ ఏడాది శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంకాల సంధ్యా సమయాన భద్రాచల పవిత్ర పావన గౌతమి నదీ తీరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జలవిహారం వేడుక కనుల పండుగ గా, కమనీయంగా, రమనీయంగా నిర్వహించారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచల రామాలయంలో తొలుత వేద పండితులు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భాజభజంత్రీల సందడి నడుమ, పల్లకిపై శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని వేంచేయింపచేసి, భక్తుల జయ జయ ద్వానాలతో ఊరేగింపుగా పవిత్ర గౌతమీనది తీరానికి తీసుకొచ్చారు. ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంపు హంస వాహనంపై శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని కూర్చుండబెట్టి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి నదికి హారతులు ఇచ్చారు. వేద మంత్రాలను పఠించారు. విద్యుత్ కాంతులు మిరుముట్లు గొలుపుతుండగా, గోదారమ్మ పులకిస్తుండగా, శ్రీరామ జయరామ అంటూ భక్తులు నినదిస్తుండగా, వేదగోష పరిమళాలు వెదజల్లుతుండగా ఆ చూడాముచ్చటైన అపురూప జంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారు జలవిహారం చేసిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది. బాణాసంచా సందడి భక్తులను అలరించింది. పవిత్ర పావన గౌతమీ నదీ తీరంలో ఐదు సార్లు హంస వాహనంపై తిరుగుతూ వైకుంఠ రాముడు భక్తులకు సాక్షాత్కరించారు. మరోవైపు రకరకాల విద్యుత్ కాంతులతో బాణాసంచా కాల్చిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది. గోదావరి ఇసుక తిన్నలపై కూర్చొని కనులారా ఈ వేడుక తిలకించిన భక్తజన హృదయాలు ఉప్పొంగాయి. శ్రీరామ..జయ రామ అంటూ భక్తులు చేసిన జయ జయ ద్వానాలు మిన్నంటాయి. గోదావరి తీరం అంతా జనసంద్రమైంది. గోదావరి తీరం వద్ద ప్రత్యేక ఆకర్షణగా ఈసారి అధికారులు తీసుకున్న చర్యలు భక్తులను ఆకర్షించాయి.

### నేడే ఉత్తర ద్వార దర్శనం

శ్రీ సీతారామచంద్ర స్వామి వారు మంగళవారం తెల్లవారుజామున భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనమివ్వనున్నారు.ఏడాదిలో ఒక్కసారి మాత్రమే స్వామి వారు ఇలా ఉత్తర ద్వారంలో భక్తులకు కనిపిస్తారు. ఆ మహత్తర దృశ్యాన్ని చూసేందుకు భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారంలో స్వామివారి దర్శించుకున్న వారికి సకల పాపాలు తొలగిపోతయనే ది భక్తుల ప్రగాఢ నమ్మకం పవిత్ర గోదావరి నదిలో సోమవారం సాయంత్రం 6 గంటలకు జరిగిన తెప్పోత్సవం వేడుకలను తిలకించడానికి భద్రాచలం చేరుకున్న భక్తులు దేవస్థానం ఏర్పాటుచేసిన వసతి గృహాలలో వేడుకను తిలకించేందుకు ఉత్తర ద్వారం ఎదురుగా ఉన్న మిధి లా స్టేడియంలోసైతం పలువురు భక్తులు బస చేశారు..

### భక్తులకు మెరుగైన సౌకర్యాలు -జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం జరుగుతున్న తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం వేడుకలు చూడడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.తెప్పోత్సవానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడారు.భారీ సంఖ్యలలో లక్షలమంది భక్తులు వస్తారని అంచనాలతో అన్ని రకాల ఏర్పాట్లు చేసేమన్నారు.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడంతోనే తెప్పోత్సవం విజయవంత%శీ% గా జరిగిందన్నారు.. గోదావరి తీరంలో తగిన సౌకర్యాలు కల్పించడంతో భక్తులు సౌలభ్యంగా వేడుకను వీక్షించారని తెలిపారు..

### ఏరు ది రివర్ ఫెస్టివల్

భద్రాద్రి పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్త జనం హల్లా దం గా, ఆనందంగా పర్యాటకులు గడిపేందుకు భద్రాచలం గోదావరి నది తీరం ముస్తాబయింది. గోదావరి నది తీరం వద్ద గుడారాలను గిరిజన సాంస్కృతి సంప్రదాయాలను గిరిజనుల వంటకాలను కరకట్ట ఏరియాలో విడిది గృహాలు సైతం ఏర్పాటు చేసి గిరిజనులు సంప్రదాయాలు ఉట్టిపడేలా స్టాల్స్ సైతం సుందరంగా ఏర్పాటు చేశారు. వైకుంఠ ఏకాదశి అధ్యయ నోత్సవాల్లో భాగంగా ఏరు ది రివర్ ఫెస్టివల్ పేరున ఏజెన్సీ గిరిజనులు సాంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యత కల్పిస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల చేత ఆటలు, పాటలు, డాన్సులు సైత%శీ% భక్తులను ఆకర్షించే విధంగా ఏర్పాట్లు చేయడంతోజిల్లా కలెక్టర్ జి తేజ్ వి, పాటి ల్ గిరిజన సంఘాలు అభినందనలు తెలిపారు.భద్రాచలంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ స్వామివారి తెప్పోత్సవ వేడుకలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల శ్రేష్ట, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం రామాలయం ఈవో కే,దామోదర్ రావు, భద్రాచలం తహసిల్దార్ దానియాల వెంకటేశ్వర్లు,జిల్లా వివిధ శాఖల అధికారులు, రామాలయం వేద పండితులు, ఉద్యోగులు,అర్చక స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన పోలీసింగ్‌తో నేరాలకు అడ్డుకట్ట



మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా వార్షిక నేర నివేదికను విడుదల చేశారు.పోలీస్ యంత్రాంగం సమస్తం సమిష్టి కృషితో నేరాలు నియంత్రణ లో ఉన్నాయని చెప్పారు. దోపిడీలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ హత్యలు, హత్యా యత్నాలువంటి నేరాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే సొత్తు రికవరీ శాతం 9 శాతం నేరాలను చేధించడం 11శాతం పెరిగిందన్నారు. సైబర్ నేరగాళ్లు దోచుకున్న సుమారు 4.5 కోట్ల నగదును బాధితుల అకౌంట్ల లోకి తిరిగి జమ చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి సరఫరాను కట్టడి చేశామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో నేరాల నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, నేరాలు జరిగే చోటుకు ఉన్నతాధికారులు పరిశీలనకు వెళ్లడం ద్వారా వాటి పరిష్కారంతో పాటు నేరాల కట్టడికి చర్యలు చేపట్టామన్నారు. పోలీస్ పెట్రోలింగ్, ఆకస్మిక వాహనాల తనిఖీ, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు, ప్రజలతో సమన్వయం, ప్రధాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో అధికారులు, సిబ్బందికి శిక్షణ నిప్పించడం ద్వారా ఫింగర్ ప్రింట్స్, ఇతర ఆధారాల సేకరణ ద్వారా చోరీ సొత్తును రికవరీ చేయడంలో గణనీయమైన పురోగతిని సాధించామన్నారు. చోరీ కేసుల్లో నిందితులను త్వరగా గుర్తించడం, వారి కదలికలపై నిఘా పెట్టడం, జైలు నుంచి విడుదలైన నేరస్థులపై నిఘా వేయడం ద్వారా ఘటనలను కట్టడి చేశామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని, ప్రతి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా బ్లాక్ స్పాట్ గా గుర్తించిన ప్రదేశాల్లో లోపాలను సరిదిద్ది సిగ్నల్ లైట్లు, బారికేడ్ల వినియోగం, రేడియం స్టిక్కర్లతో సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేశారు. విద్యా సంస్థల్లో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు సీపీ తెలిపారు.

కేసుల నమోదులో పెరుగుదల – ఫిర్యాదుల పరిష్కారంలో రికార్డు

గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎఫ్.ఐ.ఆర్ ల నమోదులో 9 శాతం వృద్ధి కనిపించింది. 2024లో 8,987 కేసులు నమోదు కాగా, 2025లో ఆ సంఖ్య 9,792కు చేరింది. పోలీసులపై నమ్మకం పెరగడం వల్లే ఫిర్యాదుల సంఖ్య పెరిగిందని సీపీ విశ్లేషించారు. గత ఏడాది 17,056 పిటిషన్లు రాగా, ఈ ఏడాది 51 శాతం పెరిగి ఏకంగా 25,820 పిటిషన్లు అందాయి.వచ్చిన పిటిషన్లలో 25,421 (98.45 శాతం) పిటిషన్లను పోలీసులు విజయవంతంగా పరిష్కరించారు. కేవలం 399 పిటిషన్లు మాత్రమే ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయి. ఆస్తుల సంబంధిత నేరాల సంఖ్యలో 9 శాతం తగ్గుదల నమోదు కావడం సానుకూల పరిణామం.ఇందుకు సంబంధించి గత ఏడాది 796 కేసులు ఉండగా, ఈ ఏడాది అవి 723కు తగ్గాయి.

ఈ ఏడాది మొత్తం రూ. 6,04,90,180 విలువైన ఆస్తి నష్టం సంభవించగా, అందులో 14 శాతం ప్రాథమిక రికవరీ జరిగింది.

మొత్తం కేసుల పరంగా చూస్తే, రికవరీ శాతం 40 శాతానికి పైగా ఉందని సీపీ వెల్లడించారు.

### హత్యా నేరాలు గణనీయంగా తగ్గుముఖం

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా హత్యా నేరాలను అరికట్టడంలో పోలీస్ యంత్రాంగం మంచి ఫలితాలు సాధించింది. గత ఆర్థిక సంవత్సరంలో 28 హత్యలు జరగ్గా, ఈసారి ఆ సంఖ్య 17కు పరిమితమైంది. అంటే 39 శాతం హత్యలు తగ్గాయి. అయితే, హత్యాయత్న కేసులు 40 నుండి 41కి పెరిగాయి. మోసాలు (458 కేసులు), ఆర్థిక నేరాల (849 కేసులు) విషయంలో పెద్దగా మార్పు లేదని, ఒక శాతం స్వల్ప తగ్గుదల కనిపిస్తోంది.మహిళా భద్రత విషయంలో జిల్లాలో కేసుల సంఖ్య ఆందోళనకరంగా పెరిగింది. గత ఏడాది 941 కేసులు ఉండగా, ఈ ఏడాది 21 శాతం పెరిగి 1,146కు చేరాయి.ఈ ఏడాది 705 మిస్సింగ్ కేసులు నమోదు కాగా, పోలీసులు గాలించి 413 మందిని గుర్తించారు.అలాగే కిడ్నాప్ కు సంబంధించి గత ఏడాది 155 కేసులు ఉండగా, ఈ ఏడాది 226కు పెరగడం గమనార్హం.అలాగే అట్రాసిటీ కేసుల విషయంలో మాత్రం తగ్గుదల (106 నుండి 97కి) కనిపించింది.

### పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేసినప్పటికీ, రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం పెరగడంపై సీపీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాల సంఖ్య 5 శాతం పెరిగి 928కి చేరింది. గత ఏడాది 312 మంది చనిపోగా, ఈ సంవత్సరం 332 మంది ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారి సంఖ్య కూడా 693 నుండి 809కి పెరిగింది.

### సైబర్ నేరాలు - టెక్నాలజీ

సైబర్ ప్రపంచంలో మోసాలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది 2,197 సైబర్ ఫిర్యాదులు రాగా, వాటిపై 384 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశారు. డయల్ 100 సేవల ద్వారా 47,884 కాల్స్ స్వీకరించి తక్షణ సహాయం అందించినట్లు తెలిపారు.

### న్యాయ వ్యవస్థలో పురోగతి

కేసుల విచారణను వేగవంతం చేయడంలో జిల్లా పోలీసులు చొరవ చూపారు. ఈ ఏడాది 2,211 మంది నిందితులకు వివిధ కేసుల్లో శిక్షలు పడ్డాయి. అలాగే లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైన కేసుల సంఖ్య రెట్టింపు అయింది. 2024లో 18,244 కేసులు పరిష్కారం కాగా, 2025లో 36,709 కేసులు పరిష్కరించబడ్డాయి. చివరగా, జిల్లాలో గంజాయి, అక్రమ రవాణా వంటి ఎన్ఫోర్స్మెంట్ కేసుల్లో 817 కేసులు నమోదు చేశామని, ప్రజల భద్రతే లక్ష్యంగా రాబోయే ఏడాది మరింత కఠినంగా వ్యవహరిస్తామని సీపీ సునీల్ దత్ స్పష్టం చేశారు.




మీడియా సమావేశంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, ఏసీపీలు వసుంధర యాదవ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, మహేష్, సర్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణాకి సూత్రదారులేవరు...?

మొదటి పేజీ తరువాయి

అన్న ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి. కొందరు ప్రజాప్రతినిధులు ఇసుక దందాకు పూర్తి మద్దతు ఇస్తుండటంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారని ఆయా ప్రాంత గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ చట్టాలను, ఆదేశాలను అమలు చేయాల్సిన అధికారులు అక్రమార్కులతో చేతులు కలపడంతో ఇసుకమాఫియా ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని విమర్శలు వస్తున్నాయి. నిన్నటికి నిన్న సాక్ష్యత్తు మండల అధికారి కార్యాలయం ముందు నుండి ఏదేచ్ఛగా తొలకాలు జరపడం గమనర్హం. ప్రభుత్వం ఇచ్చిన టోకెన్ ద్వారా పంపిణీ చేస్తున్నారా..? లేదా వీరు దొంగచాటుగా తోడేస్తున్నారా అన్న సందేహం కూడా అందరిలో మొదలైంది. అధికంగా రాత్రి వేళల్లో ఎక్కువ మొత్తంలో ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.నిత్యం ఆ వాహనాలు చేసే శబ్దం వలన రాత్రుళ్ళు నిద్ర పోలేకపోతున్నాం అంటూ స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి రెవెన్యూ, మైనింగ్ అధికారులు సమన్వయంతో అక్రమ రవాణాను అరికట్టాలని, ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చి వినియోగదారులకు ఇసుక అందించాలని పలువురు కోరుతున్నారు.

# జూలూరుపాడు నర్సరీ లోని టేకు, నారవేప దుంగలు మాయం



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ సంపదను కాపాడాల్సిన ఓ ఫారెస్ట్ బీట్ అధికారి తన వృత్తి ధర్మానికి వ్యతిరేకంగా నడుచుకున్న ఘటన చోటు చేసుకుంది.ఆ అధికారిపై శాఖా పరమైన చర్యలు తీసుకున్నా ఆయన తీరులో మార్పు రాలేదు. ఆదివారం రాత్రి జూలూరుపాడు నర్సరీ లోని టేకు,నారవేప దుంగలను ఎఫ్బిఓ తన సొంత ప్రయోజనాల కొరకు తరలించాడు.అశోక్ లైలాండ్ వ్యాన్ ద్వారా టేకు నార వేప దుంగలను పాపకొల్లు గ్రామం ముత్యాలమ్మ కాలనీలోని తన ఇంటికి తరలించాడు.వ్యాన్ లోని దుంగలను ఇంటి లోపల, ఆవరణంలో దిగుమతి చేస్తుండగా అటవీ శాఖ అధికారుల రంగ ప్రవేశం చేయడంతో ఆ ఫారెస్ట్ బీట్ అధికారి గుట్టు రట్టయింది.ఫారెస్ట్ అధికారులు ఆ ప్రదేశంలో స్వాధీనం చేసుకున్న సుమారు 17 టేకు,14 నారవేప కలప దుంగలను ఓ ట్రాక్టర్ సహాయంతో జూలూరుపాడు అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు.

**కార్యాలయానికి తరలించిన కలప పక్కదారి..?**

కార్యాలయానికి తరలించిన కలపను పట్టుబడిన సదరు ఎఫ్బిఓ పక్కదారి పట్టించాడని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు.ఆదివారం కలపను అటవీశాఖ కార్యాలయానికి తరలించే సమయంలో ఎఫ్బిఓ కార్యాలయంలోనే ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది.కలపను అటవీ శాఖ అధికారుల అనుమతి, సమాచారం లేకుండా తరలించడం ఏమిటని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

**సమాచారం కొరకు వెళ్లిన విలేకరిని అడ్డుకున్న ఎఫ్ బిఓ కుటుంబ సభ్యులు**

అర్ధరాత్రి సమయంలో కలపతో ట్రాక్టర్ వాహనం రావడంతో సమాచారం తెలుసుకునేందుకు వెళ్లిన ఓ విలేకరిని సదరు ఎఫ్ బిఓ అతని కుటుంబ సభ్యులు ఫోటోలు తీయకుండా అడ్డుకున్నారు.విలేకరి తీసిన ఫోటోలను డిలీట్ చేసి సుమారు అరగంట వరకు అడ్డుకున్నారు.

**ఘటనపై పొంతన లేని సమాధానం ఇస్తున్న ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు**

టేకు,నారవేప కలప దుంగలు ఎక్కడివి..?ఎఫ్ బిఓ తన ఇంటికి ఎందుకు తరలించాడు..?కార్యాలయానికి తరలించిన కలప తక్కువగా ఉండడం వంటి విషయంపై ఫారెస్ట్ రేంజ్ అధికారి జి ప్రసాదరావు ను వివరణ కోరగా..పొంతన లేని సమాధానం ఇచ్చారు.సదరు ఎఫ్బిఓ కు మెమో జారీ చేసినట్లు ప్రసాదరావు తెలిపారు.అటవీ సంపదను కాపాడే అధికారులే ఆ సంపదను కొల్లగొట్టేందుకు ప్రయత్నించడం జూలూరుపాడు మండల వ్యాప్తంగా చర్చకు దారితీసింది.ఈ సంఘటనపై జిల్లా అటవిశాఖ అధికారులు ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# అంత్యక్రియలకు లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం ఉచిత అల్పాహారం పంపిణీ





అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) - అశ్వాపురం కేంద్రంలో చవిటి గూడెం ఇటీవల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇరప రాధిక పేదరికం గురించి వేములపల్లి రమేష్ లైన్స్ క్లబ్ వారికి తెలియజేయగా వెంటనే వారి స్పందించి లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ వారు మృతురాలి బంధువులకు సుమారు 40 మందికి ఉచిత అల్పాహారము పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా కుటుంబ సభ్యుల విన్నపం మేరకు నిరుపేద అయిన ఇరప రాధిక అంత్యక్రియలకు రూపాయలు వెయ్యి అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బి వి సత్యనారాయణ, జివిస్ట్ కోఆర్డినేటర్ గుర్రం నాగేశ్వరరావు, బొజ్జ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని యాచకురాలు మృతి



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) : జూలూరుపాడు ప్రధాన రహదారి ప్రక్కన గుర్తు తెలియని యాచకురాలు సోమవారం మృతి చెందింది.యాచకురాలు గత కొంతకాలంగా జూలూరుపాడు,వెంగన్నపాలెం గ్రామాలలో (యాచకురాలిగా) బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ మహిళ స్థానిక ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా బిస్మిల్లా పంచర్ షాప్ వద్ద మరణించి ఉండడాన్ని సోమవారం ఉదయం 9 గంటల సమయంలో స్థానికులు గుర్తించారు.యాచకురాలు మరణించిన సమాచారం జూలూరుపాడు పోలీసు వారికి సమాచారం అందించారు.ఘటనా స్థలం వద్దకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి చూడగా,ఆమె వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేదని,సదరు మహిళ ఎరుపు,కనకాంబరం రంగు చీర ధరించి ఉందని,చీరపై లేత పచ్చ రంగు గల స్వెటర్ ధరించి ఉందని.యాచకురాలి వయసు సుమారు 50 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్య ఉంటుంది.స్థానిక సర్పంచ్,పంచాయతీ సెక్రెటరీ,స్థానికుల సహాయముతో మహిళా యాచకురాలి మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు.మహిళ వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేనందున కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రి మార్చురీలో రెండు రోజులపాటు ఉంచబడుతుందని,మహిళా యాచకురాలి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే జూలూరుపాడు ఎస్సై 8712682041,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ 8712682039 సెల్ నంబర్ లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

# పంచాయతీలో సమస్యలను పరిష్కరించాలి

**సమావేశం ఏర్పాటు చేసిన సర్పంచ్**



అశ్వాపురం, సూర్య మేజర్ న్యూస్) - మండలపరిధిలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ వలు అభివృద్ధి మౌలిక సదుపాలపై పాలకవర్గసమావేశం సర్పంచ్ మచ్చా నరసింహారావ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ప్రధానంగా పారిశుద్ధ్యం, విధి లైట్స్,త్రాగు నీరు, తదితర పనులకు ప్రజలకు అసౌకర్యంగా ఉన్నాయన్నారు. త్వరలో ఈ పనులను పూర్తి చేయాలని తీర్మానం చేసినట్లు తెలియజేశారు. పాలక వర్గం సమక్షంలో తీర్మానాలు చేసిన పనులను రేపటి నుండి మొదలు పెడతామని ,పంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పించడం కృషి చేస్తామని ,పాలక వర్గం సమిష్టి కృషితో పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి



దమ్మపేట,సూర్య మేజర్ న్యూస్)- మండలపరిధిలోని జగ్గారం గ్రామంలో కల్లూరి బోడప్ప దశదినకర్మలో దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని బోడప్ప చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లా కొయ్యల అచ్యుతరావు వారి తో స్థానికులు కుర్సం చిన్న రాజులు , కల్లూరి రాజేష్ కృష్ణ , కొమరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర విశ్వవిద్యాలయ క్రికెట్ టోర్నమెంట్లో రామచంద్ర డిగ్రీ కళాశాల విద్యార్థి





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ఖమ్మంలో కాకతీయ యూనివర్సిటీ పరిధి లోని డిగ్రీ లోనికళాశాలల క్రికెట్ టోర్నమెంట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో క్రికెట్ టోర్నీ ఫైనల్స్ ఆదివారం జరిగాయి. ఈ క్రీడల్లో కొత్తగూడెం లోనే రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ టోర్నమెంట్ లో కాకతీయ విశ్వవిద్యాలయం తరఫున పాల్గొనడ దానికి రామచంద్ర కళాశాల నుంచి బిఏ ఫైనల్ ఇయర్ విద్యార్థి కల్తి సిద్ధు ఎంపికవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. పద్మ, హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థి సిద్ధును డాక్టర్ వనజ, డాక్టర్ పూర్ణచంద్రరావు పిడి డాక్టర్ వెంకన్న, డాక్టర్ జి.మధు, శివ జ్యోతి, డాక్టర్ విద్యా ప్రవీణ, డాక్టర్ ఏ. వెంకటేశ్వర్లు డాక్టర్ సుష్మిత, రజిని, అనిత, అంజనదేవి, అధ్యాపకేతర బృందం అభినందించారు.

# కాకర్ల గ్రామ వీధుల్లో నూతన విద్యుత్ దీపాల ఏర్పాటు

**పనులను పర్యవేక్షించిన మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని కాకర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ బుల్లి ఆధ్వర్యంలో వీధులకు నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించారు. వీధి దీపాల ఏర్పాటు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల కాలంలో పలు విధుల్లో వీధి దీపాలు మరమ్మతులకు గురైయాయని, గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు రాత్రి వేళల్లో ఇబ్బందులు గురవ్వకుండా సర్పంచ్ బానోత్ బుల్లి మరమ్మతులు చేయించారని పొన్నెకంటి సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్యా నానిబాబు, జూనియర్ లైన్ మెన్ రజనీకాంత్, చెరుకుమల్లి నవీన్ బానోత్ దశరద్,సిబ్బంది యోహాను, రాము, జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, చెరుకుమల్లి నవీన్, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది సోబ్బన్ని లాలయ్య, కంచిపోగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 30, డిసెంబర్, 2025

## నేడు మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం

**వాసిరెడ్డి మురళి**



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లా కేంద్రంలోని సిపిఐ ఆఫీస్ శేషగిరి భవన్ లో, సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల స్థాయి విస్తృత జనరల్ బాడీ సమావేశం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు,జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకన్న,సలిగంటి శ్రీనివాస్, జి వీరాస్వామి, జిల్లా సమితి సభ్యులు పాల్గొంటారు. కావున మండల పరిధిలోని పార్టీ మరియు ప్రజా సంఘాల నాయకులు, నూతన సర్పంచులు, వార్డు సభ్యులు, పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు.

## రేణుకా చౌదరిని కలిసిన గురిజాల గోపి

**పినపాక రాజకీయాలపై చర్చ**

**గురిజాల గోపి కి కీలక బాధ్యతలు ?**





**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరిని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, రాబోయే ఎన్నికల వ్యూహాలు తదితర అంశాలపై సుమారు ఒక గంట పాటు సుదీర్ఘంగా ఆమెతో గోపి చర్చించారు.ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతంపై చర్చలు నిర్వహించారు.భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

**గురిజాలకు కీలక బాధ్యతలు..?**

కాంగ్రెస్ పార్టీలో జిల్లా, పినపాక నియోజకవర్గ పరిధిలో కీలకనేతగా వ్యవహరిస్తూ..మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరికి అత్యంత సన్నిహితులుగా ఉన్న గురిజాల గోపికి పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఎన్ని ఆటంకాలు.. ఒడిదుడుకులు వచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని మణుగూరులో కాంగ్రెస్ పార్టీలోనే కీలక నేతగా ఎదిగి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గురిజాల గోపి కి ఈ సారి కీలక బాధ్యతలు ఇచ్చే ఛాన్స్ ఉందని తెలుస్తోంది.

## మణుగూరు బస్ స్టేషన్ కోసం నిధులు మంజూరు చేయాలి

**అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరులో బస్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సోమవారం నుండి జరుగుతున్న శీతాకాల సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పీకర్ ద్వారా సంబంధిత మంత్రిని కోరారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలంలో గల ఆర్టీసీ డిపో శిథిలావస్థలో ఉందని గత 35 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆర్టీసీ డిపో,పక్కన చిన్న బస్‌స్టేషన్ శిథిలావస్థలో ఉందని,ప్రయాణికులకు ఇబ్బందులకు గురి అవుతున్నారని, రోడ్లపైనే బస్సులు ఎక్కేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. బస్ స్టేషన్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## కమ్యూనిస్టుగా బ్రతకడం ఒక వరం

**కమ్యూనిస్టులు మరణించిన ప్రజల హృదయాలలో "సుస్థిరం"**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** కమ్యూనిస్టుగా బ్రతకడం ఒక వరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. సోమవారం స్వర్గీయ బరిగల సాయిలు ఏడవ వర్ధంతి సందర్భంగా పట్టణపరిధిలోని రామవరం ప్రాంతంలో బరిగేలా స్మారక చిహ్నం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయిలు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులుగా, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ కార్మిక హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలు చేశారన్నారు. వ్యక్తిగా ప్రజాసంఘాల నిర్మాణంలో తన జీవితాన్నిఅంకితమిస్తూ విద్యార్థి, యువజన, నాయకుడిగా, ప్రజానాట్యమండలి కళాకారుడిగా, కార్మిక నాయకుడిగా, విజ్ఞానవంతుడుగా విప్లవకారుడుగా సమాజ శ్రేయస్సుకోసం ఎనలేని సేవలు అందించిన వ్యక్తి అని కొనియాడారు. బరిగేలా అకాల మరణం చెందడం భారత కమ్యూనిస్టు పార్టీకి, ప్రజా సంఘాలకి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నామన్నారు. రామవరం సిపిఐ పార్టీ బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభ కార్యక్రమంలో ఏఐటీయూసీ సింగరేణి కాంగ్రెస్ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకులు వంగా వెంకట్, గని గండ్ల వీరస్వామి కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఫయిుం దాదా, రామవరం సిపిఐ టూ టౌన్ పరిధి ప్రజాసంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్, రామవరం డివిజన్ కార్యదర్శి మండల రాజేశ్వరరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కమిటీ మెంబర్ సందెబోయిన శ్రీనివాస్,ముంజ, శశికాంత్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అజ్మీర బాలాజీ నాయక్, కొత్తగూడెం టౌన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అంకుష్, 2ఇంక్లైన్ మాజీ సర్పంచ్ ప్రస్తుత వార్డు సభ్యులు గుగులోతు నగేష్ ఉపసర్పంచ్ సింగిరాల రమేష్, గోగుల కొండయ్య,కొరిమి సురేష్, జలీల్, బరిగల సత్యనారాయణ, పాటి మోహనరావు, టోపీ సత్యనారాయణ, సుదర్శన్, జనగాం రాజయ్య, కుటుంబ కుటుంబ సభ్యులు బరిగల సంపూర్ణ, బరిగెల ప్రవీణ్, లతా, బరిగల భూపేష్, మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎస్కె షాహిన్, తదితరులు పాల్గొన్నారు.

## గిటారిస్ట్ చార్లెస్ విజయ్ కుమార్‌కు ఖమ్మంలో గొప్ప సన్మానం

**మెర్సి సౌండ్స్ 30.సంవత్సరాల సెలబ్రేషన్ లో పలువురి అభినందనలు**



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** గత 30 సంవత్సరాలుగా ఖమ్మం పట్టణంలోని మెర్సి సౌండ్స్ సెలబ్రేషన్ నిర్వహిస్తున్న సందర్భంగా ఇల్లందు పట్టణానికి చెందిన గిటారిస్ట్ కొండ చార్లెస్ విజయ్ కుమార్ ను ఖమ్మం పట్టణ కిరాణా జాగిరి మర్చంట్ అసోసియేషన్ హాల్ లో ఘనంగా సన్మానించారు.తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే చోట కు చేర్చి సన్మానించిన సందర్భంగా ఇల్లందు పట్టణానికి చెందిన కొండా చార్లెస్ విజయ్ కుమార్ గిటారీస్టుగా చేసిన సేవలకు గుర్తింపు ఇస్తూ పలువురు సభికులు కొనియాడారు. అనంతరం చార్లెస్ విజయ్ కుమార్ ఆయన సతీమణి మేరీ విజయ్ కుమార్ ను పూలమాలు శాలువాతో వేదికపై సన్మానించారు. గిటారా లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మెర్సీ సౌండ్స్ సెలబ్రేషన్ లో బహుమతులు సాధించిన చార్లెస్ విజయ్ కుమార్ కు ఇల్లందు మిత్ర బృందం అగస్టిన్ ప్రేమ్ రాజ్, వేమూరి సాల్మన్ రాజు, మేడిపల్లి బాబురావు, అబ్బూరి సునీల్ కుమార్, దమాల శ్యామ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఏఎంసీ అధికారుల దాడులు

**లైసెన్సులు లేకుండా పత్తి,ధాన్యం కొనుగోలు చేస్తున్న దళారీలకు జరిమానా**



**ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) –** ఇల్లందు మండలంలోని సుభాష్ నగర్, రొంపేడు గ్రామ పంచాయతీల పరిధిలో ఎ లాంటి లైసెన్సులు లేకుండా పత్తి ,ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ప్రైవేట్ షాపులపై సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్ ఎస్బిఐ బ్యాంకు సమీపంలో సుధాకర్ అనే వ్యాపారి నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు షాపును, రొంపేడు పంచాయతీ పరిధిలోని ఓ రైస్ మిల్లు ను తనిఖీ చేశారు. ఇద్దరు వ్యాపారులకు ఇటువంటి అనుమతులు లేకపోవడంతో ఒక్కొక్కరికి రూ 10వేలు జరిమానా విధించినట్లు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఏరియా వర్క్ షాప్ నందు ఫిట్టర్, ఎలక్ట్రీషియన్స్‌కు ట్రేడ్ టెస్ట్

**ఇల్లందు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు ఏరియా వర్క్ షాప్ నందు సంవత్సర కాలం ఫిట్టర్, ఎలక్ట్రీషియన్స్ అప్రెంటిస్ పొందిన వారికి సోమవారం వర్క్ షాప్ డివైజిఎం నాగరాజు నాయక్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అభ్యర్థులకు సంవత్సరంగా నేర్చుకున్న నైపుణ్యాన్ని భవిష్యత్తు లో వివిధ ప్రభుత్వ రంగంలో నిర్వహించే ప్రవేశ పరీక్ష లలో రానించాలని సింగరేణి పెరు నిలబెట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ కల్వోటియా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవేందర్ నాయక్,సీనియర్ ఫోర్మేన్ పి యుగేందర్, సీనియర్ టెక్నిషియన్లు ఎండి నజీర్ అహ్మద్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.



# అను కళంకారీ ఫ్యాషన్స్ షోరూంను ప్రారంభించిన కొత్వాల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోని శాస్త్రి రోడ్ లో నూతనంగా ఏర్పాటైన అను కళంకారీ ఫ్యాషన్స్ షోరూంను రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ షోరూంలో కళంకారీ, పెన్ కళంకారీ, పట్టు, చెందరి, కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ దొరకనున్నాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, సిపిఎం నాయకులు దొడ్డా రవి, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు , కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, గుర్రం వెంకటరత్నం, ఉండేటి ఏసుపాదం, గంధం నరసింహా రావు, పద్మ నాయుడు, చింతల చెర్వు రమేష్, వేణు, పెండ్యాల సతీష్, మాజీ కౌన్సిలర్ వేముల సత్యవతి, ఉండేటి రాణి, నామ నిర్మల, లక్ష్మి, కొమ్ము నాగమణి, కొప్పుల రాణి, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఫీజు గడువు జనవరి 2 వరకు పొడిగింపు



**ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) –** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఫస్ట్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ సెకండియర్ థర్డ్ సెమిస్టర్ థర్డ్ ఇయర్ ఫిఫ్త్ సెమిస్టర్ పరీక్షల ఫీజు కట్టడానికి చివరి తేదీ జనవరి 2 అని కోఆర్డినేటర్ డాక్టర్ బి.నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల ఫిబ్రవరి 7 నుంచి 28 తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ సకాలంలో ఫీజులు చెల్లించి ఆన్లైన్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరుకావాలని కోరారు.

# ఎంపీపీ ఎస్, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన సర్పంచ్



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మొండికుంట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సర్పంచ్ మర్రి సంధ్య రాణి సోమవారం సందర్శించారు.దీనిలో భాగంగా ఆయా కేంద్రాలలో ఉన్న సమస్యలపై పాఠశాల యజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలకు భోజనాన్ని వడ్డించారు. పాఠశాలలో మంచి నీటి సరఫరా లో సమస్య లు తెలుసుకుని తక్షణమే నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, 9 వ వార్డ్ సభ్యురాలు కొల్లు మంగమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ పోటీల విజయవంతానికి సహకరించాలి

## జిల్లా విద్యాశాఖాధికారి నాగలక్ష్మి



**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్ ) –** మండలంలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 7వ తేది నుండి 11వ తేది వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించే 69వ అండర్ 17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు విజయవంతం చేయడం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి కోరారు.సోమవారం ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధికారులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల యజమానులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఏడుళ్ల బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం మనందరికీ గర్వకారణం అన్నారు.ఈ పోటీలు విజయవంతం చేయడం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.అదే విధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కూడా ఈ టోర్నమెంటు విజయవంతం చేయడం కోసం సహకరించాలని కోరారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి ఏర్పాట్లు, రవాణా ఏర్పాట్లకు ప్రైవేటు పాఠశాలల యజమానులు సహకరించాలని కోరారు. పోటీల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, క్రీడా మైదాన సన్నద్ధత, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వసతి, భోజన ఏర్పాట్లపై మండల అధికారులతో విస్తృతంగా చర్చించారు. క్రీడాకారుల భద్రత, వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి పోటీలు కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, క్రీడా సంఘాలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సంకీర్త్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్, పిడి వీరన్న, సీనియార్ పిడి ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు కంది సుబ్బారెడ్డి, ప్రైవేటు పాఠశాలల యజమానులు గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, యూసఫ్, బండారు నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అంగోత్ రామారావు ను సన్మానించిన డా:రంజిత్ కుమార్





## ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండానే సంచలనం చేసాడని కితాబు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండలంలోని వెంగనపాలెం సర్పంచ్‌గా అంగోత్ రామారావుకు ఘన విజయం సాధించడం పట్ల జేఎన్టియు జేఏసీ చైర్మన్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంద రంజిత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.నూతన సర్పంచ్ గా ఎన్నికైన ఆంగోత్ రామారావును రంజిత్ కుమార్ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ఎలాంటి రాజకీయ అనుభవం లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి సర్పంచ్ గా గెలిలిచిన రామారావు రాజకీయాల్లోకి రావాలనికునే యువతకు స్ఫూర్తినిచ్చారని పేర్కొన్నారు.మండలంలోని యువతకు అంగోత్ రామారావును ఆదర్శంగా తీసుకోవాలాని కొనియాడారు.తెలంగాణ వ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వెంగన్నపాలెం ఎన్నిక ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిందని,జూలూరుపాడు మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వెంగన్నపాలెం గ్రామపంచాయతీ ప్రత్యేకతను చాటిందని పేర్కొన్నారు.ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని,మార్పును కోరుకుంటూ యువతను ముందుకు నడిపించారని,ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా ఒక సాధారణ వ్యక్తి సర్పంచ్‌గా ఎన్నిక కావడం ప్రజాస్వామ్యానికి గొప్ప ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు.రామారావు సర్పంచ్ గా వెంగన్నపాలెం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి,వారి సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలు చూపుతూ గ్రామ గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని డాక్టర్ రంజిత్ కుమార్ ఆకాంక్షించారు.ఈ సందర్బంగా ఉన్నత విద్యలో డాక్టరేట్ పొందిన మంద రంజిత్ కుమార్ ను సర్పంచ్ అంగోత్ రామారావు, గ్రామస్తులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందచేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంద నర్సయ్య,పుల్లయ్య,పప్పుల జాను,కాల్లోజీ రామస్వామి,బర్గడ రమేష్,గతం కాంత రావు,కల్లోజి వెంకట్,గోపాల్,పసుపులేటి పవన్, నజీర్,వేమూరి హర్ష,సందీప్,నవీన్, మహేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి ఎమ్మార్వోను అభినందించిన ఉప సర్పంచ్



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల తాసిల్దార్ కార్యాలయం ఎమ్మార్వో గా విధులు నిర్వహిస్తున్న కృష్ణకు డిప్యూటీ కలెక్టర్ గా ప్రమోషన్ రావటంతో, చుంచుపల్లి సిపిఐ మండల కార్యదర్శి, విద్యానగర్ గ్రామపంచాయతీ నూతన ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి విషయం తెలుసుకుని, ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు దేనికి..??

## మాజీ మండల అధ్యక్షులు హుస్సేన్

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడంలో ఉన్న శ్రద్ధ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టాలని కొత్తగూడెం మండల మాజీ మండల అధ్యక్షుడు హుస్సేన్ అన్నారు. సోమవారం ఆ పార్టీ నాయకులను అరెస్టు చేయడంలో ఆంతర్యం ఏమిటంటే ప్రశ్నించారు.కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. కారణాలు లేకుండానే ప్రతిసారి బీఆర్ఎస్ నాయకులను,కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని,ఈ ప్రభుత్వం పాలనపై శ్రద్ధ చూపించాలని హితవు పలికారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా నాయకులు, న్యాయవాది సంకుబాపన అనుదీప్, ధన్‌బాద్ సర్పంచ్ రాందాస్, పూర్ణచంద్ర నాయక్ ఉన్నారు.



# పులిగుండాల ఎకోఉపార్క్‌లో సందడిగా 'అటావి బర్డ్ వాక్









**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ బర్డింగ్ భారత్ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం సమీపంలోని పులిగుండాల ఎకో పార్క్‌లో నిర్వహించిన 'అటావి బర్డ్ వాక్ సిరీస్' కార్యక్రమం ఆదివారం ఉదయం ఉత్సాహంగా జరిగింది. ఉదయం 6:30 గంటల నుండి 09:30 గంటల వరకు సాగిన ఈ వాక్‌లో 30 మందికి పైగా ప్రకృతి ప్రేమికులు, పక్షి వీక్షకులు పాల్గొన్నారు.విశేష ఆకర్షణ ఉ పారడైజ్ ఫ్లై క్యాచర్ దర్శనంతో పర్యటనలో భాగంగా పులిగుండాల అటవీ ప్రాంతంలో సుమారు 60కి పైగా పక్షి జాతులను గుర్తించడం విశేషం. ఇందులో ప్రత్యేక ఆకర్షణగా అత్యంత అందమైన పారడైజ్ ఫ్లై క్యాచర్ దర్శనమివ్వడం పక్షి ప్రేమికులను ఆనందపరిచింది.గుర్తించిన ముఖ్యమైన పక్షులు వెర్డిటర్ ఫ్లై క్యాచర్ బ్లూ త్రోట్ ఫ్లై క్యాచర్ బ్లాక్ నాప్ మోనార్క్ టికెల్ బ్లూ ఫ్లై క్యాచర్ డ్రోంగో , గ్రీన్ పిజన్, రోజ్ రింగ్ పారకీట్.ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్, మాట్లాడుతూ, "ఇలాంటి బర్డ్ వాక్ కార్యక్రమాలు ప్రజల్లో ప్రకృతి, అటవీ సంరక్షణ వన్యప్రాణుల రక్షణపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పక్షులు జీవ వైవిధ్యానికి ముఖ్య సూచికలుగా ఉండటంతో, వాటి సంరక్షణ ద్వారా పర్యావరణ సమతుల్యతను సమర్థవంతంగా కాపాడవచ్చు," అని పేర్కొన్నారు.అలాగే, పులిగుండాల ప్రాంతాన్ని పక్షి వీక్షణకు ప్రాధాన్య కేంద్రంగా అభివృద్ధి చేస్తూ, ఇటువంటి అవగాహనాత్మక కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తామని ఆయన తెలిపారు.ప్రజా చైతన్యమే ప్రధాన లక్ష్యం పక్షుల సంరక్షణతో పాటు జీవ వైవిధ్యం పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

## రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమ కార్యకలాపాలపై అటవీ శాఖకఠిన చర్యలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం జిల్లా అటవీ విభాగ పరిధిలోని చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమ కార్యకలాపాలపై అటవీ శాఖ కఠిన చర్యలు చేపట్టినట్లు శ్రీమతి వి. మంజుల, ఫారెస్ట్ డివిజనల్ అధికారి , ఖమ్మం గారు తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, తేదీ 28.12.2025 తెల్లవారుజామున సుమారు 03:00 గంటలకు, అందిన విశ్వసనీయ సమాచారంతో చీమలపాడు సెక్షన్‌కు చెందిన అటవీ సిబ్బంది, పి కిషోర్ కుమార్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి సైదా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ డి శ్రీకాంత్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మరియు ఖమ్మం స్పెషల్ టీం ఫారెస్ట్ డివిజనల్ అధికారి, ఖమ్మం, చీమలపాడు అటవీ సిబ్బంది ఆధ్వర్యంలో, ఖమ్మం టీమ్ సహకారంతో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా, రాగబోయినగూడెం –నార్త్ బీట్, కంపార్ట్మెంట్ నం. 14/2 లో అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా రిజర్వ్ ఫారెస్ట్‌లో అక్రమంగా ప్రవేశించి బోర్‌వెల్ త్రవ్వకము నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయింది. ఈ సందర్భంగా టూ12జుఖ3699 మరియు ఆూ04ఆూ3294 నంబర్ల బోర్‌వెల్ లారీలను అటవీ శాఖ స్వాధీనం చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేయబడినట్లు, అటవీ భూముల పరిరక్షణలో భాగంగా, రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా వంటి చర్యలపై కఠినమైన పరిరక్షణ విధానాలను పాటిస్తున్నామని, అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని శ్రీమతి వి. మంజుల, ఫారెస్ట్ డివిజనల్ అధికారి , ఖమ్మం గారు హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లో ఏదైనా అక్రమ కార్యకలాపాలు గమనించిన పక్షంలో ప్రజలు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల

### ఓటర్ల జాబితా తుది ప్రచురణకు 2026 జనవరి 10ను అఖరి తేదిగా నిర్ణయించినట్లు తెలిపారు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ మున్సిపాలిటీల చట్టం ప్రకారం, రాష్ట్రంలోని మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీల పరిధిలో ఉన్న మొత్తం 117 మునిసిపాలిటీలకు సంబంధించి అన్ని వార్డుల పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ విడుదల చేశారు. ఓటర్ల జాబితా తుది ప్రచురణకు 2026 జనవరి 10ను అఖరి తేదిగా నిర్ణయించినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మునిసిపాలిటీలో మొత్తం 32 వార్డులకు గాను ఓటర్ల జాబితా తయారు చేయాల్సి ఉందని మునిసిపల్ అధికారులు వెల్లడించారు.

**షెడ్యూల్ ప్రకారం..**

ఈ నెల 30న మునిసిపాలిటీ/మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈసీఐ పోలింగ్ స్టేషన్ల డేటాను తిరిగి అమర్చడం, 31న వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ డేటాను పునఃవ్యవస్థీకరించడం, అదే రోజు పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ల రోల్స్‌లో డేటాను అమర్చడం జరుగుతుందని తెలిపారు. జనవరి 1న పేర్లు, చిరునామాలపై అభ్యంతరాలను స్వీకరించేందుకు నోటీసు బోర్డులపై పోలింగ్ స్టేషన్ వారీగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. 5న యూఎల్బీ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో మునిసిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తారు. 6న జిల్లా స్థాయిలో జిల్లా ఎన్నికల అధికారుల సమీక్ష జరుగుతుంది. అనంతరం జనవరి 10న ఓటర్ల తుది జాబితా, పోలింగ్ స్టేషన్ల తుది వివరాలతో కలిసి మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్ల వారీగా ఫైనల్ పబ్లికేషన్ చేస్తామని ఏదులాపురం మునిసిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## గేదె తెచ్చిన గొడవ

### రెండు కుటుంబాల మధ్య ఘర్షణ ఒకరు మృతి



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్ :** గేదె ప్రతి రోజు తమ ఇంటి ముందుకు వస్తుందనే గొడవ ఒకరి ప్రాణం తీసింది. వేంసూరు ఏ ఎస్ ఐ జయబాబు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం రాజుగూడెం గ్రామంలో మరకపూడి వెంకటరావు, బొల్లిపోగు వెంకటేశ్వరరావు లు ఇరుగుపొరుగు ఇళ్లల్లో నివసిస్తుండగా కొద్దికాలంగా గేదెల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి రెండు కుటుంబాల మధ్య గేదె తమ ఇంటి ముందుకు వస్తుందంటూ మరోసారి గొడవ పడ్డారు. మరకపూడి వెంకటరావు(48)పై బొల్లిపోగు వెంకటేశ్వరావు కర్రతో ఒక్కసారిగా విచక్షణ రహితంగా దాడి చేయడంతో మరకపూడి వెంకటరావు ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. వెంటనే స్థానికులు సత్తుపల్లి హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతు మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉండగా ఒక కుమార్తె పుట్టుకతో దివ్యంగురాలు అవ్వగా మరో కుమార్తెకు ఇటీవలే వివాహం నిశ్చయం చేసి త్వరలో వివాహం చేయాలనీ నిర్ణయించారు. ఇంతలోనే కుటుంబ పెద్ద మృతితో పెద్ద దిక్కు కోల్పోయారు. వేంసూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రౌడీషీటర్లకు పోలీస్ కౌన్సెలింగ్ : టౌన్ ఏసీపీ



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :**పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సోమవారం ఖమ్మం నగరంలోని రౌడీషీటర్లకు టౌన్ ఏసీపీ రమణమూర్తి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఏసీపీ కార్యాలయంలో ఒక్కొక్కరి నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వారు ఎక్కడెక్కడ నివాసం ఉంటున్నారు.. ఏం పని చేసి జీవిస్తున్నారో ఆరా తీశారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని పెర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్తులు, రౌడీషీటర్లు, నేర స్వభావం గలవారు తమ నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, కాదని ఎవరైనా యథావిధిగా నేరాలకు పాల్పడుతున్నట్లు తేలితే ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జాలకు పాల్పడే రౌడీషీటర్లు, రియల్టర్లపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలిపారు. నగరంలో జరిగే నేరాల్లో ఎక్కువగా రౌడీ షీటర్లే నిందితులుగా ఉంటున్నారని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుని దాడులకు దిగుతూ.. పోలీస్ రికార్డుల్లోకి ఎక్కుతున్న నేపథ్యంలో వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయడంలో భాగంగా ముందుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు.గత కొంత కాలంగా తమ వైఖరిని మార్చుకుని ఏలాంటి నేరాలు పాల్పడకుండా, పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కాకుండా సత్ప్రవర్తనతో వున్న పాత నేరస్తులను ఒక్కొక్కరి కేసు దైరీని పరిశీలించి వారిపై వున్న రౌడీషీట్ ను తొలగించారు. నేరాలు పునరావృతం పరిణామాలు ఉంటాయని, తిరిగి రౌడీ షిట్ తెరుస్తామన్నారు.ఎక్కడైనా రౌడీషీటర్లు, నేరస్తులు ఇబ్బంది పెడుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తాను...సర్పంచ్ నాగమణి

**కొండవనమాల నుండి గొల్లెనపాడు వరకు బీటీ రోడ్ 6.50 కోట్లు మంజూరు.**





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** అభివృద్ధి తన చేయమని అందర్నీ కలుపుకొని గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ గోసు నాగమణి ఉద్ఘాటించారు. ఈ మేరకు అభివృద్ధి ప్రదాత వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలత్ రామదాసు నాయక్ తమ గ్రామం పట్ల విదేయులుగా లుగా ఉన్నారని ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈసందర్భంగా మాజీ ఎంపిపి గోసు మధు మాట్లాడుతూ..రహదారులు లేక ఎన్నో ఏళ్ళుగా ప్రజలు ఇబ్బందులు పడ్డారని కొండవనమాల గ్రామం నుండి గొల్లెనపాడు గ్రామ వరకు వెళ్లే అంతర్గత రోడ్ అభివృద్ధి చేయాలనే ఒక సంకల్పంతో ఉన్న తనకు గ్రామ పంచాయితీ ఎన్నికల ముందు బీటీ రోడ్ నిర్మిస్తానని ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అభివృద్ధి ప్రదాత వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకుపోయి సుమారు 5 కిలో మీటర్లు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరిన ప్రకారం ఎమ్మెల్యే స్పందించి బీటీ రోడ్ నిర్మాణం కోసం 6.50 ఆరు కోట్ల యాభై లక్షల రూపాయలు మంజూరు చెపించారని సూర్య పత్రిక విలేకరికి వివరి%శీ%చ్చారు ఎమ్మెల్యే కి అంతే కాకుండా జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరావు,బట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు సహకారం అందించారని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారికి అభినందనలు తో పాటు కృతజ్ఞతలు తెలిపారు. మార్క పాడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ కి ప్రత్యేక%శీ%గా కృతజ్ఞతలు తెలిపారు.

# వీధి కుక్క దాడిలో చిన్నారికి గాయాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** వీధి కుక్క దాడిలో చిన్నారికి గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామం బీసీ కాలనీకి చెందిన రెండవ తరగతి చదువుతున్న 8 సంవత్సరాల కోట శరణ్య ఇంటి వెనుక భాగంలో తెలిసిన వారి ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా కుక్క శరణ పై అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచింది. కుక్క దాడి చేయడం భయపడిన చిన్నారి కేకలు వేయడంతో తల్లి కోట మణి కుక్కని తరిమి గాయపడిన చిన్నారిని పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. కుక్క దాడితో చిన్నారికి మోకాలి పై భాగంలో బలమైన గాయం అయిందని చికిత్స అందించామని ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది తెలిపారు. వీధి కుక్కలు, కోతులు బెడదతో పెనుబల్లి మండలంలో ప్రజలు, బాటసారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాటి దాడులతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మండలంలో ఏదో ఒకచోట కోతుల దాడులకు గురి అవుతున్నారు. కొత్తగా ఏర్పడిన పంచాయితీ పాలకవర్గం వీటిపై దృష్టి సారించి వీధి కుక్కలు, కోతుల గుంపుల నుండి కాపాడాలని కోతులను, కుక్కలను నిర్మూలించే చర్యలు చేపట్టాలని పెనుబల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రాణాంతకంగా మారిన కిష్టారం - తాళమడ మార్గం

**తమ్మిలేరు వంతెన అలైన్‌మెంట్ తప్పిదమే వందల ప్రాణాల బలులు**



**సత్తుపల్లి . సూర్య దినపత్రిక. డిసెంబర్ 29. కాంసెన్సీ రిపోర్టర్ :** కిష్టారం నుండి తాళమడ వరకు సాగాల్సిన రహదారి నేడు ప్రజలకి భయానక ప్రయాణంగా మారింది. ముఖ్యంగా సత్తుపల్లి దాటిన తరువాత ఉన్న తమ్మిలేరు వంతెన ప్రాంతం వరుస ప్రమాదాలకు కేంద్ర బిందువుగా నిలుస్తోంది. ఈ ఒక్క వంతెన కారణంగా ఇప్పటికే వందల కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయి శోకసంద్రంలో మునిగిపోయాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఈ వంతెనపై లారీలు, భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతూ లోయలో పడిపోయిన ఘటనలు అనేకం. ఫలితంగా అమాయక ప్రజలు తమ ప్రాణాలను కోల్పోయారు. ఇది సహజ ప్రమాదం కాదు, మానవ తప్పిదంతో నిర్మితమైన మౌలిక వసతి వైఫల్యం అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పు అలైన్‌మెంట్ ప్రమాదాలకు అసలు కారణం ఈ వంతెనకు ప్రధాన సమస్య దాని తప్పు రోడ్డు అలైన్‌మెంట్. సహజంగా నేరుగా వెళ్లాల్సిన రహదారిని అనవసరంగా వంకరలు తిప్పుతూ నిర్మించడంతో వాహనాల నియంత్రణ కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. అదనంగా వంతెనపై తరచూ ఏర్పడుతున్న గుంతలు ప్రమాద తీవ్రతను మరింత పెంచుతున్నాయి. స్వార్థ రాజకీయాల వల్ల మారిన రహదారి దిశ ప్రజల ఆరోపణల ప్రకారం, కొంతమంది రాజకీయ నాయకులు మరియు వారి అనుచరుల స్వార్థ ప్రయోజనాల కోసమే రహదారి దిశను మార్చారు. వారి అనుచరుల భూములకు కమర్షియల్ విలువ పెరగాలని, భూములు కోల్పోకుండా ఉండాలన్న ఉద్దేశంతో సహజ మార్గాన్ని పక్కనపెట్టి ఈ ప్రమాదకర అలైన్‌మెంట్‌ను అమలు చేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజానికి రోడ్డు నేరుగా నిర్మించి ఉంటే, నేడు వందలాది కుటుంబాలు తమ వారి మరణ వేదనను అనుభవించాల్సిన అవసరం ఉండేదే కాదని స్థానికులు వాపోతున్నారు.

**ఎన్నోసార్లు హెచ్చరించినా పట్టించుకోని అధికారులు**

ఈ వంతెన ప్రమాదకరమని గతంలోనే పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్లినా, ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం మాత్రం కనబడలేదు. తాత్కాలిక మరమ్మత్తులతో కాలం గడిపేయడం తప్ప, ప్రాణాలను కాపాడే నిర్ణయాలు తీసుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వాలి "హైవేలు, రోడ్లు మేమే నిర్మిస్తున్నాం%శా% అభివృద్ధి మేమే తెచ్చాం" అని గొప్పలు చెప్పుకునే పాలకులు, ఇప్పటికైనా ఈ వంతెన అలైన్‌మెంట్‌ను మార్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఇది రాజకీయ అంశం కాదు ఇది అభివృద్ధి వ్యతిరేకం కాదు ఇది నేరుగా ప్రజల జీవన హక్కు ప్రశ్న. రాబోయే రోజుల్లో అయినా మరిన్ని ప్రాణాలు గాల్లో కలవకుండా, ఈ ప్రమాదకర వంతెనపై తక్షణమే నిపుణుల కమిటీతో సమీక్ష చేసి శాశ్వత పరిష్కారం చేపట్టాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తున్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**





**ఖమ్మం, డిసెంబర్ -29 :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఐతనబోయిన ఉమ సింగరెడ్డి పాలెం రెవెన్యూ నందు సర్వే నెంబర్ 131,132, 132ఇ లలో తమకు ఉన్న భూమి రాజకీయ పలుకుబడితో కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని, బెదిరిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురంకు చెందిన నంద్యాల శ్రీనివాస రావు ప్రభుత్వ సీలింగ్ భూమి సర్వే నెంబర్ 101,104 లో గల 13 ఎకరాలను 13 మంది నిరుపేదలకు 1976-77 లో ఇందిరా గాంధీ ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందని, అట్టి భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారని,ప్రభుత్వం స్పందించి భూమిని స్వాధీనం చేసుకుని పట్టాదారులకు తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏఓకు వ్రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సుబ్బమ్మ తన కుమారుడు 30 గుంటల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తన భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండాకు చెందిన ఇస్లావత్ బుజ్జి తనకు సదరం సర్టిఫికెట్ లో వికలాంగత్వం తప్పుగా నమోదు కావడం వల్ల దివ్యాంగుల పెన్షన్ ఆగిపోయిందని తనకు సరైన సర్టిఫికెట్ జారీ చేసి దివ్యాంగుల పెన్షన్ వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా..





**చింతకాని హై స్కూల్‌ని సందర్శించిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ని సోమవారం నాడు చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు సందర్శించారు. హై స్కూల్ ప్రాంగణంలో గ్రామంలోని యువత ఆటలాడుకునేందుకు అనువైన సమయంలో యువతకు అవకాశం ఇచ్చేందుకు సోమవారం నాడు ప్రధానోపాధ్యాయులు శర్మతో కలిసి చర్చించారు. అనంతరం ఈ విషయంపై హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సానుకూలంగా స్పందిస్తూ యువత ఆడుకు నేందుకు అనుమతి ఇచ్చారు. ఈ విషయం పై గ్రామంలోని యువత సర్పంచ్ కిలారు మనోహర్ బాబుకి కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతరం స్కూల్ ఆవరణలో పరిసరాలను పరిశీలించి పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారంతో మునుముందు మంచి పనులను చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చి తరగతి గదులలో ఉన్న స్కూల్ పిల్లలతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు,చిలువేరు నరసింహారావు గ్రామ యువత కణతాల సతీష్,ఎన్నెబోయిన జైపాల్,రేగురి నరేష్,పొనుగోటి నరేష్,జలగనబోయిన నరేష్ ,తోట వెంకటేష్,అలీ పాషా మొదలైన వారు పాల్గొన్నారు.

# సరిపడా యూరియా నిల్వలు లభ్యం .. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



### ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి యూరియా పంపిణీ ప్రారంభం

### యూరియా లభ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, డిసెంబర్ -29** ఖమ్మం జిల్లాలో సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిహసోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజులకు సంబంధించి 13 వేల 642 మెట్రిక్ టన్నుల యూరియా ఖమ్మం జిల్లాకు అవసరం ఉండగా, మనకు ఇప్పటి వరకు 9 వేల 407 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 5 వేల 100 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరత లేదని తెలిపారు. ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్హవచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించిహయూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సాగు చేసే పంట స్వభావం అనుగుణంగా యూరియా సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని, అధికంగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానం



### 2026 జనవరి 21 లోగా దరఖాస్తు చేసుకోవాలి

### 2026 ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష నిర్వహణ

### గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన గోడపత్రికను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్లు

**ఖమ్మం, సూర్య బ్యూరో :** గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని 2026 జనవరి 21 లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు, గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ , బీసీ, జనరల్ గురుకుల బాలికల, బాలుర పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, 6 నుంచి 9వ తరగతులలో (ఇంగ్లీష్ మీడియం) ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఆసక్తి గలవారు 2026 జనవరి 21 లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని, వివరాలకు ఫ్రెజూం:7/స్త్రషెవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ ను పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, సోషల్ వెల్ఫేర్ డిసిఓ జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మసీదు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ పీవీ అధినేత సయ్యద్ సాదిక్ అలీ





### ఆల్ హాజీ సయ్యద్ మధార్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :** హైద్రాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో గ్రేటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్. తిరుమలాయపాలెం మండలం సయ్యద్ నగర్ స్టేజ్ నందు. మసీదు నిర్మించుచున్న మసీదు నిర్మాణమునకు భూమి పూజ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ. పాతర్లపాడు స్టేజి వద్ద నిర్మిస్తున్న ఆల్ హాజీ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ తరపున నిర్మిస్తున్న నూతన మసీదు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం అయినది మరిపెడ బంగ్లా మరియు ఖమ్మం జిల్లా నలుమూలల నుండి వేలాదిగా మసీదు శంకుస్థాపన కార్యక్రమానికి కుల మతాలకు అతీతంగా వచ్చి ఈ మజీద్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి నజీరుద్దీన్. తిరుమలాయపాలెం ఖమ్మం రూరల్ నేలకొండపల్లి కూసుమంచి రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు. సయ్యద్ సైదా గౌస్ పాషా.. సుభాని. ఖలీమ్.. కార్యదర్శులు బషీర్ తనహా రాశిద్. ఖమ్మం టూ టౌన్ బాధ్యులు అల్లాబక్షు అయుబ్ ఖాన్.ఎస్ కే సలీం, ఎస్ కే బాబు హాజమీయా,గోల్తాండ.సర్పంచ్ సుజాత అనిల్ కుమార్ .

# ఉపాధి హామీ చట్టానికి తూట్లు





### పేదల జీవితాలతో చెలగాటం

### డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్‌లినీ

### విబి గ్రామ్ జితో శ్రమ దోపిడీకి ఆద్యం

### ఆర్ జి పి అర్ ఎస్ ఇంచార్జ్ సుభాష్ ,పిసిసి మెంబర్, జోనల్ కోఆర్డినేటర్ జావేద్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచి పేదల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చాలగటం ఆడుతోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మండల పరిధిలో పెద్దగోపతి, స్నానాల లక్ష్మీపురం గ్రామాల్లో ఆర్ జి పి ఆర్ ఎస్ ఇంచార్జ్ సుభాష్ యాకర్ర, పీసీసీ మెంబర్, జోనల్ కోఆర్డినేటర్ మహ్మద్ జావేద్, పిసిసి మెంబర్ వడ్డే నారాయణ ల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఉపాధి హామీ పథకం అనేది ఒక చట్టబద్ధమైన పథకముని ప్రజలు పని కావాలని ప్రభుత్వాన్ని కోరితే ప్రభుత్వం పని కల్పించాలి లేదా పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. కానీ ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రజల హక్కును ప్రభుత్వ దయాదాక్షణ దాక్షిణ్యంగా మార్చిందని అన్నారు. గతంలో పజ్రలు ప్రతి ఏటా 100 రోజుల వరకు పనిని డిమాండ్ చేయవచ్చు .ఇప్పు డు: పభ్రుత్వం మీ పంచాయతీని గుర్తించి, బడ్జెట్ కేటాయిస్తేనేపజ్రలకు పని లభిస్తుందని అన్నారు. గతంలో ఏ గ్రామీణ ప్రాంతంలోనైనా పజ్రలు పని కోరవచ్చు ఇప్పు డు, కేంద్రపభ్రుత్వం వీబీ గ్రాంజి కింద ఏ పంచాయతీని అయితే నోటిఫైచేస్తుందో, అక్కడ మాత్రమమే పని దొరుకుతుంది అని అన్నారు. గతంలోఏడాదిపొడవునా పని కల్పించేవారు. ఇప్పు డు వ్యవసాయ రద్దీసమయంలో 60 రోజుల పాటు పనిని నిషేధించారనీ అన్నారు. దీనివల్ల పజ్రలు తక్కువ వేతనానికి, కనీస వేతనం కంటేతక్కు వ ధరకేవ్యవసాయ కూలీలుగా వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది అని అన్నారు. గతంలో: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నిర్ణీత MGNREGA వేతన రేటు ఉండేది అని ఇప్పు డు ఖచ్చి తమైన వేతన రేటు లేదు అని కేంద్రం పంచాయతీకి ఎంత నిర్ణయిస్తేఅంత మాత్రమే ఉంటుందని అన్నారు. గతంలో గ్రామ సభ మరియు పంచాయతీలే స్థానిక పనులను, ఆస్తులను నిర్ణయించేవి,ఇప్పు డు నిధులు, పనులు మరియు ఆస్తులను కేంద్రపభ్రుత్వమే నిర్ణయిస్తుందని మీ పంచాయతీ ఎంపిక కాకపోతే, అక్కడ పనులు ఉండవు అని అన్నారు. గతంలో కేంద్రమే వేతనాలు చెల్లించేదని ఆలస్యమైతేపరిహారం కూడా ఇచ్చేదని అన్నారు. ఇప్పు డు: కేంద్రం 60% మాత్రమే ఇస్తుందనీ రాష్ట్రాలు 40% భరించాలనీ రాష్ట్రాల వద్ద నిధులు లేకపోతే వేతనాల్లో జాప్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఫలితంగా వీబీ గ్రామ్జి వల్ల నిరుద్యోగం పెరుగుతుందని, కనీస వేతనం లేకుండా ప్రజలు శ్రమ దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. పట్టణానికి వలసలు పెరిగి స్థానిక జీవనోపాధి దెబ్బతినే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పనులు నిర్ణయించే అధికారాన్ని గ్రామపంచాయతీలు కోల్పోతాయని అన్నారు.

# జనవరి 4 న పెన్షనర్ల సదస్సు

### డైరీ ఆవిష్కరణ, సీనియర్ పెన్షనర్లకు సన్మానం




**ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్ డిసెంబర్ 29:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు గురించి చర్చించేదుకై జనవరి 4 న పెన్షనర్ల సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)రాష్ట్ర కార్యదర్శి వి మేరిఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. సోమవారం ఉదయం కృషిభవన్ లొజిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగిన కార్యనిర్వాహకవర్గ సమావేశంలో మేరి ఏసుపాదం మాట్లాడూతూ పెన్షనర్ల బకాయిలు చెల్లింపులు సకాలంలో చేయనందుకు పెన్షనర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లింపులు జరిగేలా తగు చర్యలు తీసుకోవాల ని కోరారు.జనవరి4 న జరిగే పెన్షనర్ల సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జాతీయ నాయకులు, రాష్ట్ర భాధ్యులు పాల్గొంటున్నారని, ఈ సదస్సు లో పెన్షనర్ల సమస్య లు చర్చిస్తామని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. పెన్షనర్ల సదస్సు అనంతరం ఎస్జిపిఏటి 2026 డైరి ఆవిష్కరణ తో పాటు సీనియర్ పెన్షనర్లకు సన్మానం చేస్తామని పరిశపుల్లయ్య చెప్పారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్, ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, జల్లావెంకటేశ్వర్లు, బోజెడ్లకృష్ణ కుమారి, తాడిఅంజలి,బెల్లం రాధాకృష్ణ మూర్తి, పివిఆర్కెవి ప్రసాదరావు, జిమధుకర్ రెడ్డి, కనపర్తి నాగప్రసాద్, చాపలమడుగు సుధాకర్ యంవెంకటరామనర్సయ్య పాల్గొన్నారు.

## రేణుక చౌదరిని మర్యాదపూర్వం కలిసిన నూతన సర్పంచ్‌లు

### మూడు వెంకట్ నాయక్ అజ్మీర నీలిమ బాలాజీ నాయక్



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో లక్ష్మీదేవి పల్లి అజ్మీర తండా ల లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు మూడు వెంకట్ నాయక్, అజ్మీర నీలిమ బాలాజీ నాయక్, కాంగ్రెస్ మండల నాయకులు బోడ సుదర్శన్ రాజ్యసభ సభ్యురాలు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ని మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో అత్యధిక గ్రామపంచాయతీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పట్ల రేణుక చౌదరి హర్షం వ్యక్తం చేశారు ఇది కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం అని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజల ఆకాంక్షల అనుగుణంగా పనిచేస్తూ గ్రామాల్లో సుపరిపాలన అందించాల్సిన బాధ్యత ఎంతో ముఖ్యమని రేణుక చౌదరి సూచించారు అభివృద్ధి సంక్షేమ పథకాలు చివరి అంచుల ప్రజలకు చేర్యాల కృషి చేయాలని పార్టీ ప్రతిష్టను గ్రామస్థాయిలో మరింత చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రేణుక చౌదరి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తిరుమలాయపాలెం మండలం లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆదరణ ఎంతో గర్వకారణం.ఇది ప్రజలకు కాంగ్రెస్పై ఉన్న నమ్మకానికి స్పష్టమైననిదర్శనం. నూతనంగా ఎన్నికైన సర్పంచులు పార్టీలకతీతంగా ప్రజలందరికీ న్యాయం చేస్తూ పారదర్శకంగా పాలన అందించాలని గ్రామాల అభివృద్ధి దేశాభివృద్ధికి పునాది ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సర్పంచ్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ గ్రామాల్లో సుపరిపాలనకు మార్గదర్శాలుగా నిలవాలన్నారు నిలవాలన్నారు ఉండాలన్నారు

## కోటి రూపాయల వ్యయంతో నూతన మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్టు గ్రేటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్



**తిరుమలయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** జింకల గూడెం గ్రామంలో మసీదు శంకుస్థాపన ....సయ్యద్ ఇమామ్ కు ఘన సన్మానం.తిరుమలయపాలెం మండలంలో గోల్ తండ గ్రామపంచాయతీ లోని జింకలగూడం గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన మసీదుకు శంకుస్థాపన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్, గ్రేటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుమారుగా కోటి రూపాయల అంచనాతో పూర్తిగా తమ సొంత నిధులతో మసీదు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్న సయ్యద్ ఇమామ్ సేవాభావం అందరి మనసులను కదిలించింది.మత సౌహార్దం సామాజిక బాధ్యతకు ప్రత్యేకగా ఈ కార్యక్రమం నిలిచిందని గ్రామస్తులు కొనియాడారు.గ్రామాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సేవాభావ కార్యక్రమాలను ప్రతి సంవత్సరం చేస్తూ తమ వంతు కర్తవ్యంగా భావిస్తూ తమకు చేతనైనది సహాయం చేస్తూ ఎంతో సేవలను అందిస్తున్న మదర్ సాయి చారిటబుల్ ట్రస్ట్, గ్రేటర్ ఇన్ఫ్రాస్ట్ చైర్మన్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి తన సొంత ఖర్చులతో భూమిని కేటాయించటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని మత పెద్దలు గ్రామ పెద్దలు చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా మదర్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్, గ్రేటర్ ఇన్ఫ్రాస్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ ను గోల్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు ఆయా వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రజల ఐక్యతతో గ్రామ అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు.మసీదు నిర్మాణానికి ముందుకు వచ్చిన సయ్యద్ ఇమామ్ కు జింకలగూడం పరిసర గ్రామాలకు ముస్లిం పెద్దలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సవార్ధాన్ని మరింత బలోపేతం చేస్తాయని వారు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మథర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ వెయిటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ మాదిరిపురం మదర్సా కరెస్పాండెంట్ బాది ఉజ్జమ గ్రామ పెద్దలు సయ్యద్ మదర్ సాహెబ్ గోల్ తండా సర్పంచ్ బానోత్ సుజాత అనిల్ కుమార్ ఉప సర్పంచ్ షేక్ చందు సయ్యద్ మదర్ డీలర్ షేక్ కరీం షేక్ ఇమామ్ సయ్యద్ ఇమామ్ సయ్యద్ మదర్ సయ్యద్ సైదా షేక్ నజీర్ సయ్యద్ సిలార్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా మేకల తండా గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ బానోత్ లక్ష్మి బద్రునాయక్



**తిరుమలాయపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-** మూడున్నర కోట్ల బీటీ రోడ్డుకు శ్రీకారం రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో తంబూరి దయాకర్ రెడ్డి రామ సహాయం నరేష్ రెడ్డి ఆశీర్వాదంతో మా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని మేకల తండా సర్పంచ్ బానోత్ లక్ష్మి బద్రు నాయక్ అన్నారు ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోలేని మేకల తండా గ్రామపంచాయతీ ని నూతనంగా ఎన్నికైన బానోత్ లక్ష్మి బద్రు నాయ క్ అభివృద్ధి పథంలో నడిపిస్తానని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో, రామ సహాయం నరేష్ రెడ్డి ఆశీర్వాదంతో మేకల తండా కుక్కల తండ గ్రామపంచాయతీలను అభివృద్ధి పదంలో నడిపిస్తానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ స్పష్టం చేశారు.గత రెండు నెలల క్రితం రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేసిన బీటీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. అభివృద్ధికి తొలి అడుగు వేశారు మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా చేపట్టిన ఈ రోడ్డు పనులు గ్రామ ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూర్చాలని ఆమె పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో నుండి నుండి వరంగల్ వెళ్లే సుమారుగా మూడున్నర కోట్ల పనులకు గత రెండు నెలల క్రితం శంకు స్థాపన చేయగా, అట్టి పనులను నూతన సర్పంచ్ గా ఎన్నికైన బానోతు లక్ష్మి బద్రు నాయక్ సోమవారం బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ లక్ష్మి బద్రునాయక్ మాట్లాడుతూ కుక్కల తండ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో తంబూరి దయాకర్ రెడ్డి ఆశీస్సులతో, రామ సహాయం నరేష్ రెడ్డి సూచనలతో నిత్యం గ్రామ ప్రజలకు గ్రామ అభివృద్ధిని గ్రామ ప్రజల కు అందుబాటులో ఉంటూ పనిచేస్తానని ప్రజలకు సుపరిపాలన అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ బాలాజీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోతు బావ్ సింగ్, బోడ లక్ష్మణ్, బానోతు రవి , శంకర్ సుక్య, రాజు బాల, పోచ, తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి మండల ఫారెస్ట్ అధికారులు తమ బాధ్యత నిర్వహిస్తే అటవీ భూములు అటవీ మిగులుతుంది

### అక్రమంగా అటవీ భూముల్లో బోరు పాయింట్లు వేస్తున్న వారిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 29) :** సింగరేణి మండల ఫారెస్ట్ అధికారులు తమ బాధ్యత నిర్వహిస్తే అటవీ భూములు అడవి మిగులుతుంది.. ఇప్పటికే అటవీ భూములు అన్యాక్రాంతమైన అని తెలంగాణ ప్రజలకు తెలుసు. ఫారెస్ట్ అధికారుల అలసత్వమే దీనికి కారణమని ప్రజల్లో నాటుకుపోయింది. ఖమ్మం జిల్లా అటవీ విభాగ పరిధిలోని చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమ కార్యకలాపాలపై అటవీ శాఖ కఠిన చర్యలు చేపట్టినట్లు శ్రీమతి వి. మంజుల,ఫారెస్ట్ డివిజినల్ అధికారి , ఖమ్మం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారుజామున సుమారు03:00 గంటలకు,అందిన విశ్వసనీయ సమాచారంతో చీమలపాడు సెక్షన్‌కు చెందిన అటవీ సిబ్బంది, పి కిషోర్ కుమార్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి సైదా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ డి శ్రీకాంత్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఖమ్మం స్పెషల్ టీం ఫారెస్ట్ డివిజినల్ అధికారి,ఖమ్మం,చీమలపాడు అటవీ సిబ్బంది ఆధ్వర్యంలో,ఖమ్మం టీమ్ సహకారంతో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా,రాగబోయినగూడెం నార్త్ బీట్,కంపార్ట్మెంట్ నం. 14/2 లో అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా రిజర్వ్ ఫారెస్ట్‌లో అక్రమంగా ప్రవేశించి బోర్‌వెల్ త్రవ్వకము నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయింది.ఈ సందర్భంగా టా12జఖ3699 ౹ా04ాా3294 నంబర్ల బోర్‌వెల్ లారీలను అటవీ శాఖ స్వాధీనం చేసుకుంది.ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేయబడినట్లు,అటవీ భూముల పరిరక్షణలో భాగంగా,రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు,అక్రమ రవాణా వంటి చర్యలపై కఠినమైన పరిరక్షణ విధానాలను పాటిస్తున్నామని,అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని శ్రీమతి వి. మంజుల,ఫారెస్ట్ డివిజినల్ అధికారి , ఖమ్మం హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లో ఏవైనా అక్రమ కార్యకలాపాలు గమనించిన పక్షంలో ప్రజలు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఈజీఎస్‌ను యథాతథంగా కొనసాగించాలి

### జీపీ తీర్మానం చేయాలని వినతి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేవల్లి డిశంబర్ 29) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈజీఎస్‌ను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ తీర్మానించాలని సోమవారం సింగరేణి జీపీ సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ), పాలకవర్గానికి వ్యవసాయ కార్మిక సంఘం వినతిపత్రం అందజేసింది.ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వీబీజీ రామ్‌జీ పేరుతో చట్ట సవరణకు చేస్తుందన్నారు.కేంద్రం ఉపాధి హామీ చట్టం నుండి తప్పించుకోనటానికి చట్టాన్ని,స్కీమ్ మారుస్తుందన్నారు.చట్ట సవరణతో 60శాతం నిధులు కేంద్రం 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందన్నారు.ఉన్న ఉపాధి కార్డుల రద్దు చేస్తుందని,కొత్తకార్డు జారీ నిలిపివేసిందన్నారు. పేదలకు ఉపాధి ని దూరం చేసే వీబీజీ రామ్‌జీ బిల్లుపై పంచాయతీలు తీర్మానించి పేదల పక్షాన నిలవాలని కోరారు.ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు తలారి దేవప్రకాష్,ముక్క సీతారాములు,ఇల్లంగి పిచ్చయ్య,పాసిన్ని నాగేశ్వరరావు,పిట్టల నాగరాజు,నల్లబెల్లి ప్రతాప్,అన్నారపు కృష్ణ తదితరులు ఉన్నారు.

## దయాకర్ రెడ్డిని కలిసిన ట్రస్మా నేతలు

### సమస్యల పరిష్కారానికి వినతి



ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా, పాలేరు డివిజన్ నూతన బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఆయనకు పరిచయం చేశారు. అనంతరం పాఠశాలల నిర్వహణలో ఎదురవుతున్న పలు సాంకేతిక ఇబ్బందులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను దయాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వీటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరారు. దీనిపై దయాకర్ రెడ్డి స్పందిస్తూ.. సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు జి. కాంతారావు, జిల్లా ట్రెజరర్ వై. నరసయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి. ఇర్షద్ అహ్మద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బి. నాగార్జున, జిల్లా ఈసీ మెంబర్ కే. నాగేశ్వరరావు పాల్గొన్నారు. పాలేరు డివిజన్ అధ్యక్షులు పొదిల శివకృష్ణ, సెక్రెటరీ బి. శ్రీనివాస్, ట్రెజరర్ కే. సీతారాములు తదితరులు ఉన్నారు.

## మతి భ్రమించి మాట్లాడుతున్న బి.ఆర్.ఎస్ నాయకులు

### కాంగ్రెస్ ప్రజాకర్షణ పతాకాలతో ప్రజల్లోకి

### బి.ఆర్ ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** బి ఆర్ ఎస్ నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజులు మతి భ్రమించి కాంగ్రెస్ పార్టీ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ,అలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలనీ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు..రాజకీయంగా ఎదగలేక, కాంగ్రెస్ పార్టీ పై చిల్లర ఆరోపణలు చేస్తున్నారని, జిల్లాలో 565 గ్రామపంచాయితీలు ఉంటే 370 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింధని,పంచాయితీ ఎన్నికలలో ప్రజలు చీదరించినా వారి బుద్ధి మారలేదని విమర్శించారు.చట్టం ముందు అందరూ సమానులేనని,కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం గానీ,నాయకులు గాని భౌతిక దాడులను ప్రోత్సహించదని అన్నారు, ప్రజా పాలనలో ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు పరుస్తూ బడుగు బలహీన , అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేరువ కావడం చూసి రాజకీయంగా ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం సరైనది కాదని హితవు పలికారు, కాంగ్రెస్ పార్టీ పార్టీపై ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, శాంతి కాముముకులని, వారు శాసన సభ సభ్యులుగా ఎన్నికైన నాటి నుంచి గత మధిర నియోజకవర్గానికి,ప్రస్తుత మధిర నియోజకవర్గానికి ఎంత తేడా ఉందో మధిర నియోజకవర్గ ప్రజలకు తెలుసని అందుకే వారిని గత నాలుగు(4) సార్లు గెలిపించారని గుర్తు చేశారు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వీరయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కమల్ రాజ్ లకు భట్టి విక్రమార్క మల్లుని విమర్శించే స్థాయి కాదని హితవు పలికారు.

## ఆపరేషన్ స్మైల్‘-XII కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : అడిషనల్ డీజీ

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా బాల కార్మికులు, తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, అక్రమ రవాణాకు గురైన చిన్నారులను రక్షించి,వారికి పునరావాసం కల్పించేందుకు చేపడుతున్న ‘ఆపరేషన్ స్మైల్‘-XII కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐడీ & ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజీపీ చారు సిన్హా అన్నారు.2026 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించే పన్నెండోవ ‘ఆపరేషన్ స్మైల్‘కార్యక్రమంలో భాగంగా జిల్లాల పోలీసు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, కార్మిక, విద్య మరియు ఆరోగ్య శాఖలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చీ+హా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుండి అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీ మాట్లాడుతూ... బాల కార్మికులు, చిన్నారుల దుర్భర స్థితిలో ఉండే ప్రాంతాలను తెలుసుకొని వాటిని బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి చిన్నారులను విముక్తి కలిగించాలన్నారు. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, ట్రాఫిక్ కూడళ్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, టీస్టాళ్ళు, దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఆపరేషన్ స్మైల్‌లో చైల్డ్ ట్రాక్ పోర్టల్, ముఖ



కవళికలను గుర్తించే దర్పణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సత్ఫలితాలనిచ్చిందని అన్నారు. అనేక మంది తప్పిపోయిన పిల్లలను దర్పణ్ అప్లికేషన్ సాయంతో గుర్తించి తల్లి దండ్రులకు అప్పగించారని అన్నారు. ఇతర రాష్ట్రాల చిన్నారుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు. పిల్లలను అక్రమంగా తరలించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారని అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో చిన్నారులను రక్షించేందుకు ఒక్కొక్క డివిజన్ లో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్,ఇద్దరు ఏఎస్సై ఇద్దరు కానిస్టేబుళ్లు (మహిళా అధికారితో సహా)తో కూడిన ఐదుగురు సభ్యులతో కూడిన బృందాలు తనిఖీలు చేయనున్నట్లు అడిషనల్ డీసీపీ రామానుజం తెలిపారు. మైనర్లను ఇంటి పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని అన్నారు.

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా..

### తృటిలో తప్పించుకున్న డ్రైవర్

**నేలకొండపల్లి సూర్య మేయర్ న్యూస్ :** అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా కొట్టింది. డ్రైవర్ తృటిలో తప్పించుకున్నారు.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం వద్ద ట్రాక్టర్ పల్టీ కొట్టింది.ఖమ్మం నుంచి ఏపీ లోని ఓ క్వారీ వద్ద కు సోమవారం ట్రాక్టర్ వెళ్తుంది.మండలం లోని చెరువుమాధారం గ్రామం వద్దకు రాగానే ట్రాక్టర్ అదుపు తప్పింది.దీంతో బోల్తా కొట్టింది.డ్రైవర్ లక్ష్మయ్య తృటిలో ప్రమాదం



నుంచి తప్పించుకున్నారు.పక్కనే ఉన్న వ్యవసాయ బావి నుంచి రెప్పపాటులో ప్రమాదం తప్పింది.

## మతి స్థిమితం కోల్పోయి తప్పిపోయిన వ్యక్తినీ కుటుంబం చెంతకు చేర్చిన అన్నం సేవా ఫౌండేషన్




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** 2021 లాక్ డౌన్ సమయంలో ఖమ్మం పట్టణం 2 టౌన్ పరిధిలో ఒక 60 సంవత్సరాల వృద్ధుడు చెత్త కప్పులో అచేతన స్థితిలో పడిఉండగా ప్రజలు అన్నం సేవా ఫౌండేషన్ వారికి సమాచారం అందించగా, అన్నం శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్లి ఆ వృద్ధుడిని ఆశ్రమానికి తీసుకుని వచ్చి వైద్యం చేయించగా ఇటీవల కోలుకొని తన పేరు భూక్యా బాలు అని, ఊరు రుద్రవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని తన వివరాలు తెలుపగా, ఖమ్మం నుండి అంబులెన్స్ లో అతన్ని అప్పగించడానికి తీసుకొని ఎన్.టి.ఆర్ జిల్లా , మైలవరం మండలం రుద్రవరం వెళ్లగా ఊరి ప్రజలు గుర్తు పట్టలేదు. అక్కడి నుండి చీమలపహాడ్ అనే గ్రామం వెళ్ళి మళ్ళీ అక్కడి నుండి పెద్దతండ వెళ్ళి విచారించగా తండా వాసులు భూక్యా బాలుని గుర్తుపట్టి ఈ తండా లోనే అతని తమ్ముడు భూక్యా రాము ఉన్నాడని సమాచారం ఇచ్చారు. భూక్యా రాము ద్వారా భూక్యా బాలు కుమారులు నూజివీడు లో ఉంటున్నారని తెలుసుకొని అక్కడి నుండి ఏలూరు జిల్లా నూజివీడు కి వెళ్లి వారి తమ్ముడు భూక్యా రాము సమక్షంలో భూక్యా బాలుని కుమారులు భూక్యా శ్రీను, భూక్యా యేసు కు అప్పగించడం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు. ఇతను గత 35 సంవత్సరాల నుండి మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుండి వెళ్ళిపోయి మరలా తిరిగి వచ్చేవాడు. కానీ లాక్ డౌన్ కు ముందు మాత్రం ఇంటి నుండి వెళ్ళిపోయి తిరిగి రాలేదు. ఇక చనిపోయాడు అనుకోని కర్మకాండలు జరిపించాలని అనుకున్న రోజునే అతనిని తీసుకుని వచ్చి అప్పగించడం జరిగింది. చనిపోయాడు అనుకున్న వ్యక్తి తిరిగి వచ్చేసరికి కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు... ఈ కార్యక్రమంలో అన్నం శ్రీనివాస రావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పిడమర్తి



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో మర్యాద పూర్వకం గా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా రాజకీయాల గురించి చర్చించారు. కాంగ్రెస్ పార్టీ పేద,బడుగు బలహీన వర్గాలకు చేరువై,వారి హృదయాలలో చిరస్థాయిగా కాంగ్రెస్ పార్టీ బలమైన పార్టీ గా నిలిచిపోతుందని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యం లో ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వక్కల గడ్డ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## చైనా మాంజా విక్రయించిన వినియోగించిన చర్యలు: పోలీస్ కమిషనర్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి








**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, డిసెంబర్ -29 :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలని వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెండవ త్రైమాసికం ముగిసే నాటికి ఖమ్మం జిల్లాలో ప్రాధాన్యత రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 54.15 శాతం పూర్తి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు అందించాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 14.31 కోట్ల రూపాయలు మాత్రమే అందజేయడం జరిగిందని, యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు మంచి పురోగతి సాధించారని, వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాలకు సంబంధించి కేవలం 19 శాతం మాత్రమే పంపిణీ చేయడానికి గల కారణాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ. లకు 2025-26 లో 2968 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా సెప్టెంబర్ చివరి నాటికి 1503 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 9 వేల 113 స్వశక్తి సంఘాలకు 994 కోట్ల 48 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవి ప్రసాద్, ఈడి. ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా పంపిణీ

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**భూ విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా పంపిణీ చేయాలి**

**10 రోజులలో రాష్ట్రవ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ అమలు**

**యూరియా బుకింగ్ యాప్, యూరియా పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం, డిసెంబర్- 29 :** సాగుచేసే ప్రతి రైతుకు అవసరమైన మేర సమృద్ధిగా యూరియా సకాలంలో పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం హైదరాబాద్ నుంచి యూరియా బుకింగ్ యాప్, యూరియా పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా సరిగ్గా లేని కారణంగా గత సీజన్ లో యూరియా సరఫరాలో కొంత ఇబ్బందులు వచ్చినప్పటికీ రైతులకు 9.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని మంత్రి తెలిపారు. ప్రస్తుత యాసంగి సీజన్ కు ఎటువంటి యూరియా కొరత లేదని, జిల్లా కలెక్టర్ల నుంచి ప్రతిపాదన అందిన వెంటనే స్టాకు పంపడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు. యూరియా పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్యాక్స్ కేంద్రాలలో, ప్రైవేటు డీలర్ల వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులకు నీడ ఉండేలా షామియానా, త్రాగు నీరు వసతి కల్పించాలని మంత్రి తెలిపారు.యాప్ వినియోగంలేని జిల్లాలలో రైతుల పట్టా పాస్ పుస్తకాలను పరిశీలించి భూ విస్తీర్ణం ఆధారంగా యూరియా అమ్మకాలు జరిగేలా చూడాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత సిబ్బందిని సేల్ పాయింట్స్ వద్ద అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. జిల్లాలో ఉన్న యూరియా స్టాక్ వివరాలతో ప్రెస్ నోట్ విడుదల చేయాలని, ప్రతి సెంటర్ వద్ద అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు. యూరియా రైతులకు మాత్రమే చేరాలని, ఇతర అవసరాల కోసం బదిలీ కావద్దని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిరోజు యూరియా స్టాక్ వివరాలను కలెక్టర్లు పరిశీలించాలని, అవసరం ఉన్న చోట వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. రాబోయే పది రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ వినియోగంలోకి వస్తుందని మంత్రి తెలిపారు.లిరాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణా రావు మాట్లాడుతూ సకాలంలోయూరియా పంపిణీ రైతులకు సంబంధించిన సున్నితమైన అంశమని, దీనిని జిల్లా కలెక్టర్ లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సి.ఎస్. సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా స్టాక్, డిస్ట్రిబ్యూషన్ పాయింట్స్ ఎక్కడ ఉన్నాయి, ప్రతిరోజు ఎంత యూరియా పంపిణీ జరుగుతుంది వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. రైతులకు యూరియా పంపిణీ చేయడంతో పాటు సంబంధిత వివరాలను ఎప్పటి కప్పుడు మీడియాకు అందిస్తూ సానుకూల దృక్పథం ఏర్పడేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం కంటే 87 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో 2 లక్షల 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఎక్కడ ఎటువంటి కొరత లేదని, మొత్తం 11 వేల 912 సేల్ పాయింట్ల ద్వారా యూరియా రైతులకు విక్రయిస్తున్నామని అన్నారు. మహబూబ్ నగర్, జనగాం, నల్గొండ, పెద్దపల్లి, ఆదిలాబాద్ జిల్లాలలో డిసెంబర్ 20 నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా సరఫరా జరుగుతుందని, 82 వేల 59 మంది రైతులు 2 లక్షల 1 వేల 789 బ్యాగుల యూరియా యాప్ ద్వారా కొనుగోలు చేశారని తెలిపారు. లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రైవేట్ డీలర్ల నుంచి రైతులకు యూరియా పంపిణీకి పటిష్ట చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి యూరియా షాపు వద్ద వాలంటీర్ లను ఏర్పాటు చేశామని అన్నారు. మార్క్ ఫెడ్ వద్ద మరో 8 వేల 100 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నిందుతుడికి 20 ఏండ్ల జైలు శిక్ష

**2 లక్షల జరిమానా ప్రాసిక్యూషన్‌కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** గంజాయి కేసులో నిందుతుడికి 20 ఏండ్ల జైలు శిక్ష .....2లక్షల జరిమానా విధిస్తూ.. మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె. ఉమాదేవి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కధనం ప్రకారం... 2020 ఏడాది అక్టోబర్ 8 న కొణిజర్ల పోలీసులు ఆధ్వర్యంలో తనికెళ్ళ గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన ఇన్నోవా కారు ను తనిఖీ చేయగా 19లక్షల విలువ గల 130 కేజీల గంజాయిని గుర్తించారు. నిందుతుడుని అదుపులో తీసుకునే విచారించగా అక్రమార్జన కోసం చింతూరు నుండి జాహిరాబాద్ కు గంజాయి సరఫరా చేస్తునట్లు విచారణ వెల్లడైంది.నిందితుడు సంగారెడ్డి జిల్లా మనియార్ గ్రామానికి చెందిన కేతావత్ ప్రవీణ్ కుమార్ (25)గా గుర్తించి కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో చీణూూ, 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించినఅప్పటి విచారణ అధికారలు ఇన్స్పెక్టర్ వసంతకుమార్, ఎస్సై మొగిలి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ రామారావు,కానిస్టేబుల్ మల్లికార్జున రావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (ూ×)) హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు, శ్రీనివాస్, హోంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# వైన్స్ షాపులపై చర్యలు తీసుకోవాలి



**అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన బీజెవైయం జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో వైన్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపడుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ను కలిసి వినతి పత్రం అందించారు.మండలం లని బోదులబండ కు చెందిన బీజేవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేలకొండపల్లి పట్టణంలో ఉన్న వైన్స్ షాపుల నిర్వహాకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి దోచుకుంటున్నారని ఆరోపించారు.వైన్స్ షాపుల వద్ద రహదారుల వెంట వాహనాలు నిలపటం వలన రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని అన్నారు.ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే సమగ్ర విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు, రమేష్,జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.